జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 23
స్థాపితం: 1930
5-6-1987
శుక్రవారం
12 పేజీలు రూపాయి

రెవిన్యూ మంత్రి అనుచరులకోసం అర్ధరాత్రి మార్పులు అర్ధంతరంగా స్టేలు అధికార్లపై వత్తిడులు

అరాజకం సృష్టిస్తున్నారు!

సహకార ఎన్నికల రణరంగంలో నామినేషన్ల ఘట్టం ముగిసింది. 28 తేది ఎన్నిక జరుగనున్న సొసైటీలకు 4 తేది నామినేషన్లు వేశారు; 30 తేది పోలింగు జరిగేవాటికి రేపు (6 తేది) నామినేషన్లు జరుపు.

ఎన్నికలు దగ్గరపడేకొద్దీ గ్రామాల్లో ఉద్రిక్తత, అలజడి, అశాంతి నెలకొంటున్నాయి. మండలాలు, జిల్లా ప్రత్యక్ష ఎన్నికల్లో రగిలిన సెగలు, పొగలు మంటలుగా పరిణమించి రాజకీయ వాతావరణాన్ని అగ్నిగుండంగా మార్చివేస్తున్నాయి.

సహకార సంఘాల ఎన్నికలు ఇంత ఉద్రిక్తంగా జరగడం ఎప్పుడూ లేదు. మహామహులు. ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సింగిల్ విండో పేరుతో గ్రామాల్లో పెట్టిన కుంపటి, ఆయనకమ్ముడు రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి దాన్ని మరింత గాలికి గందరగోళం సృష్టిస్తున్నారు. గ్రామాలకు, గ్రామస్తులకు మాత్రమే పరిమితంకావలసిన చిల్లర మల్లర సొసైటీల ఎన్నికనుకూడా తన ప్రతిష్ఠతో ముడివేసి, కలిదెట్టతో ప్రతి గ్రామమూ ఒక రణరంగంగా మారిపోతుంది. మండల ఎన్నికలతో మొదలైన గ్రామకక్షలు, వీటిమూలంగా శాశ్వతమైపోవటం ఖాయం.

కో ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మెన్ తదితర పదవి జిల్లాలోని మూడువర్గాలూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, జీవన్మరణ సమస్యగా తీసుకొంటున్నాయి. మునిసిపాలిటీలు, మండలాలతో సగం ఊపిరి కోల్పోయిన అనంవర్గాన్ని ఈ ఎన్నికతో పునఃస్థాపితం చేయాలని నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కసరత్తు చేస్తున్నారు ఆదేశాలతో, పట్టుదలతో తమ ప్రాభవాన్ని పునరుద్ధరించుకోవడానికి ఆనంవర్గం అహోరాత్రులు శ్రమిస్తూంది. మరొకప్రక్క జనార్ధనరెడ్డి వర్గమూ తక్కువపడ్డది జరపడంలేదు.

ఈ హోరాహోరీ ముష్టాముష్టి పోరులో పార్టీల ఎల్లలు, వర్గాల అనుబంధాలు కూడా చెల్లాచెదరైపోయేట్లున్నాయి. ఇందుకు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారే నాంది పల్కారు రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి గ్రామాలపర్యటన ఆయన కారు, రాత్రి పూట విడుదలలేకుండా అనుభోస్తున్నది కాంగ్రెసు, తెలుగుదేశమనే తేడా పాటించే పాటించరి ఓటు వేస్తే మూరాజులందరి ఇంటి ముంగిటా ఆగుతూంది. తానొక పార్టీ సభ్యుడనికాని, పార్టీలోని ఇతరులతో సంహాసంప్రదింపులు జరిపి, జిల్లా మొత్తంమీద కాంగ్రెస్ శ్రేయస్సును కాపాడాలనే స్పృహకానీ ఆయనలో వున్నట్లు లేదు.

కత్యం ప్రేరేపిస్తున్నారు. నీతిగా న్యాయంగా నడిచే అధికారులను హడలుకొడ్తున్నారు.

ఆయనలో ఎన్నికలపైత్యం ఎంతగా ముదిరిపోయిందంటే, తన మనుషులు గెల్వరని భయంగా రుజువైన ప్రతి సొసైటీ ఎన్నికనూ ఏదోఒక మార్గంలో నిలిపివేయడానికి ప్రయత్నిస్తున్నారు

ఎందుకీ సొసైటీఎన్నికల ప్రహసనం?

ఇంకొకప్రక్క రెవిన్యూమంత్రి అధికారుల మద్దతుతో, అధికారమదాంధతతో, బెదరింపులతో, రాబాచీపనులతో బ్యాంకును హస్తగతం చేసుకోవడానికి విఫలయత్నం చేస్తున్నారు. నిత్యం వల్లించే ప్రజాస్వామ్య సూత్రాలు సాంప్రదాయాలను మంటగలిపి, ప్రజలు ఛీకొడతారన్న వెరపునుసైతం విడనాడి అరాచకత్వం ఎన్నికల ప్రకటన విడుదలైన తర్వాత సహకారమంత్రినుంచి ప్రతి గంటకు నెల్లూరు చేరుతున్న తంతి సందేశాలు. టెలిఫోన్ ఆదేశాలు చూస్తుంటే ఈ రాష్ట్రంలో, ఈ జిల్లాలో అసలు ప్రజాస్వామ్యమనేది ఒకటుందా? నిరంకుశత్వం రాజ్యం చేస్తున్నదా అన్పిస్తుంది.

—కొరవ 7 వ పేజీ

జలగంపై అసంతృప్తి వీచికలు!

పి సి సి అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు ధోరణిపట్ల రామదాసు రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్రమైన అసంతృప్తి. అంకోళన చెలరేగుతున్నాయి. మండల, జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో పార్టీ ఘోరపరాజయం చవిచూసిన తర్వాత కూడా, పార్టీని పటిష్ఠపరచడానికి ఆయన ఎటువంటి శ్రద్ధ కనపరచకపోవడం, తన ప్రవర్తనలో ఎటువంటిమార్పుకూ ఎకలం పెంచకపోవడంపట్ల సర్వత్రా నిరసన వ్యక్తమౌతూంది.

మండల ఎన్నికల ఫలితాలు వెలువడి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు వెంగళరావు కాంగ్రెస్ ముఖ్యులను సమావేశపరచి పరిస్థితులను సమీక్షించుకోవడం కాని, భవిష్యత్తులో అనుసరించదగిన విధానాలను రూపొందించడంకాని చేయలేదు.

మా హైదరాబాదు ప్రతినిధి

వారానికో, పదిరోజులకో ఒకసారి ఢిల్లీ నుంచి విమానంలో రావడం, గాంధీ భవన్‌లో కనపడుతూ చేరినవారితో మాట్లాడటం, పొద్దుతిరగకముందే తిరుగుమని వెళ్ళిపోవడం.... ఇదీ తంతు.

అసలే తమను విస్మరిస్తున్నారన్న అసంతృప్తితోవున్న విజయభాస్కరరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, రాజశేఖరరెడ్డి వంటి కాంగ్రెస్‌వాదులకు, కాంగ్రెస్ సలహాకోసం కమిటీ వేస్తున్నట్లు ప్రకటించి అందులో తన వందిమాగధ బృందమైన మంతెన కృష్ణారావు, చక్రపాణివంటి వారిని నియమించడంతో వీరికి పుండుమీద కారం చల్లినట్లయింది మంతెన ఇత్యాదులు ఇప్పటికే పి.సి.సి. కార్యవర్గంలో సభ్యులు. పార్టీలో ఒకవర్గానికి

—కొరవ 7వ పేజీలో

నరసాపురం గ్రామ పంచాయితీ
టెండరు నోటీసు

[illegible]పేట మండలము నరసాపురం గ్రామ పంచాయితీ 1987-88 సంవత్సరమునకు ఈ దిగువ తెలియజేసిన అయిటముల కొరకు సీలువేసిన టెండర్లు 19-6-87 మధ్యాహ్నం 3 గంటల వరకు తీసుకొనబడి 3-30 గం॥ తెరువబడును. డిపాజిట్టు రు. 50/- లు

1) [illegible] అద్దె [illegible] సామానులు, స్టార్లు, ట్యూబులు సప్లై.

డిపాజిట్టు రు. 50/- లు

2) గొట్టపు బావులకు సంబంధించిన విడిభాగములు సప్లయి చేయుట.

ధరావత్తు రు. 20/- లు

బట్టేపాటి యానాదయ్యనాయుడు
సర్పంచ్

మైపాడు గ్రామ పంచాయితీ
టెండరు నోటీసు

ఇందుకూరుపేట మండలం. మైపాడు గ్రామ పంచాయితీకి 1987-88 సంవత్సరమునకు ఈ దిగువ తెలియజేసిన అయిటములు సీలువేసిన టెండర్లు 19-6-87 తేదీన కోరబడుచున్నవి. డిపాజిట్టు రు. 50/- లు అదేరోజు 3 గంటలకు తెరువబడును.

1) [illegible] బల్బులు, బాటిల్స్, స్టార్లు, ట్యూబులు సప్లై.

డిపాజిటు రు. 50/- లు

2) గొట్టపు బావులకు సంబంధించిన విడిభాగములు సప్లయి చేయుట.

డిపాజిటు రు. 20/- లు

దువ్వూరు రాధాకృష్ణారెడ్డి
సర్పంచ్

కోవూరు ప్రిం॥డి॥ ము॥ కోర్టులో
O. P. No. 6/87

1) [illegible] 2) [illegible] 3) [illegible]

[illegible] నోటీసు

[illegible] 23-6-87 తేదీ [illegible] 10-30 గంటలకు [illegible]

[illegible]

పినాకిని తీరం

మా 'బాస్' కు
కోపం వచ్చిందట!

[illegible] 'బాస్' [illegible]

[illegible] 1987 [illegible]

[illegible] 1983 నుండి [illegible] 1985 నుండి [illegible]

ఈ పునాది రాళ్లు
సమాధిరాళ్లు కావుగదా!

[illegible]

[illegible] ఏమైనా శ్రీనివాసులురెడ్డిగారు ఈరాళ్ల ప్రహసనాన్ని తగ్గించుకోవడం, మాటలలో పొదుపును పాటించడం చేయగలిగితే ఆయనకు, ఆయన మంత్రిత్వానికి మాన్యత చేకూరుతుంది!

చరణ్ సింగ్

కీర్తిశేషులైన మాజీప్రధాని శ్రీ చరణ్ సింగ్ ఒకసారి నెల్లూరు వచ్చారు; అయితే ఆయన ప్రధానిగా రాలేదు, జనతా ప్రభుత్వంలో ఒక మంత్రిగా వచ్చారు.

1978 శాసనసభ ఎన్నికల ప్రచార సందర్భంలో 22-2-78 తేదీ సాయంత్రం హెలికాప్టర్‌లో వచ్చారు; [illegible]

[illegible] నెహ్రూ, ఇందిరాగాంధీ, మొరార్జీదేశాయ్, రాజీవ్‌గాంధీ నెల్లూరు వచ్చారు; లాల్ బహదూర్‌శాస్త్రి, చరణ్‌సింగ్ రాలేకపోయారు.

దివంగత ప్రధానియైన చరణ్ సింగ్‌కు

—తరువాయి 10వ పేజీలో

జమీన్ రైతు

అమానుషం

మామూలు పరిస్థితుల్లో అయితే, మామూలు సాంప్రదాయాల ప్రకారమైతే శ్రీలంకలోని తమిళులకు భారతదేశం ఆహారం, మందులు అయినా ఆ దేశం అభీష్టానికి విరుద్ధంగా, ఆ దేశం అంగీకారం లేకుండా పంపడం తప్పేఅవుతుంది. కాని శ్రీలంకప్రభుత్వం ఆ దేశంలోని తమిళులపట్ల అమానుషంగా, అనాగరికంగా, పరమ కిరాతకంగా ప్రవర్తిస్తూ, వారు ఆర్తనాదాలు చేస్తుంటే ప్రక్కనే వున్న సోదరులు చూస్తూ ఎట్లావూరుకోగలరు? తమిళనాడు ప్రజల ఆందోళన అలజడులు ఒత్తిడులనుబట్టి కాకపోయినా మానవతాదృష్టితోనైనా బాధితప్రజలకు సహాయం అందించకుండా ప్రక్కనేవున్న భారతదేశం ఎట్లావుండగలుగుతుంది?

అందువల్లనే 3 తేది పడవలలో పంపిన ఆహారసామగ్రి, మందులు బాధితప్రజలకు అందకుండా సముద్రంలో శ్రీలంక ప్రభుత్వం భారత పడవలను అడ్డగించినా, మరురోజే విమానాల ద్వారా ఆ సహాయాన్ని జాఫ్నా ప్రజలకు అందించి భారతప్రభుత్వం మాట, పరువు నిలుపుకున్నది. రాగల పరిణామాలను వూహించకుండా వ్యవహరించి అప్రతిష్ఠపాలైనా, కడకు దృఢంగా వ్యవహరించి తన చర్యలోని మానవతను, నైతికబాధ్యతను చాటగలిగిన భారత ప్రభుత్వం అభినందనీయం.

అలీనోద్యమ నాయకుడుగా అంతర్జాతీయ స్థాయిలో తన కున్న ప్రతిష్ఠ చెడిపోతుందనే భీతితో రాజీవ్‌గాంధీ ఈ విషయంలో మెతకధోరణి నవలంబిస్తున్నారన్న విమర్శ వుంది; ఈ చర్యద్వారా ఆయన దాన్ని రూపుమాపుకున్నారు. వ్యక్తిగత ప్రతిష్ఠకంటే, మానవతా ధర్మం గొప్పదని చాటుకున్నారు.

శ్రీలంక అధ్యక్షుడు జయవర్ధనే రావణాసురుని వలెనే వున్నారు. తనదేశంలో జాతులసమస్య తలఎత్తితే దాన్ని చట్టబద్ధంగా అణచుటకు సకాలచర్యలు తీసుకోవచ్చు; వాటిని ప్రశ్నించడానికి ఎవ్వరికి హక్కులేదు. కాని పరాయిదేశస్థులమీద యుద్ధం సాగించినట్లు విమానాలనుండికూడా బాంబులవర్షం కురిపించడం, వృద్ధులు పిల్లలు అనే విచక్షణకూడా లేకుండా మానవ మారణహోమం గావించడం, తిండి, మందులు వగైరా నిత్యావసర వస్తువులు సైతం అందకుండా తమిళులు అత్యధికంగాగల జాఫ్నా ద్వీపకల్పాన్ని అష్టదిగ్బంధనం చేయడం.... ఇటువంటి రాక్షసకృత్యాలు సాగిస్తున్నపుడు వారి సోదరులంగానేకాదు, మానవతాదృష్టి గలిగిన ఇరుగు పొరుగు వారుగా, నాగరికులుగా ఆ ప్రజల సంక్షేమంపట్ల మనకున్న కనీసధర్మాన్ని నెరవేర్చకుండా చేతులుముడుచుకొని కూర్చున లేము.

లంక తమిళుల సమస్యతో పంజాబు సమస్యను పోల్చడం జయవర్ధనే అపరిణత రాజకీయ పరిజ్ఞానాన్ని, మనస్కతను చాటుతున్నది. శ్రీలంకలో తమిళుల స్వతంత్ర రాజ్యస్థాపనను మనం సమర్థించడంలేదు. వారిని తోటిదేశీయులుగా, తోటి మానవులుగా చూడమని చెప్తున్నాము. జయవర్ధనే ఎన్నిసార్లు కూలతప్పుతున్నా, తమిళులమీద ఎంత కసాయితనంగా ప్రవర్తిస్తూ, ఎంతగా రెచ్చగొడుతున్నా భారత ప్రభుత్వం సహనాన్ని వహిస్తున్నదంటే దాని లక్ష్యం ఆ దేశంలోని తమిళప్రజల సంక్షేమమేగాని, వారి రాజకీయోద్యమాలతో ప్రమేయం పెట్టుకోవడంకాదు.

ఇకముందైనా శ్రీలంక ప్రెసిడెంటు జయవర్ధనే ఆ దేశ తమిళులపట్ల రాక్షసరాజుగాకాక మానవతతో ప్రవర్తించడం బాగుంటుంది. విమాన దాడులతో, సైనికచర్యలతో ప్రజల స్వాతంత్ర్య కాంక్షను అణచలేరు; అట్లా అణచగలిగే అవకాశమున్నా మన ప్రాంతంలో బంగ్లాదేశ్ ఏర్పడి వుండేదేకాదు. ఈ చారిత్రక సత్యాన్ని జయవర్ధనే స్ఫురణకు తెచ్చుకొని, శ్రీలంక తమిళులనుకూడా లంకేయులవలెనే సమదృష్టితో సమాన ప్రతిపత్తితో చూడడం వివేకవంతంగా వుంటుంది. తమిళులను రాపిడి పెట్టదలిస్తే ఆర్తులైన ఆ ప్రజలకు భారతదేశం మానవతా దృష్టితో సహాయ సానుభూతులు అన్నివిధాల అందించక తప్పదు.

జమీన్ రైతు 4.6.1937

పినాకిలి భారం — గూడూరు రైతుల బాధ

ప్రభుత్వం ఒకచేత్తో దానంచేసి, ఒకచేత్తో పీక్కుంటున్నది మాగాణికి రూ 1-0-1-8 లు రెమిషన్ ఇచ్చిందని సంతోషపడుతున్నాం మరోచేత్తో పశ్మిమాణ తీరవ ఏదో కారణంచెప్పి పినాకి వేస్తున్నది. ఈ నవకరం పినాకిల రూపేణా రెండువేలదాకా గుంజింది. నార్మల్ వాటరురేటు పేరుతో ఎంతో శిస్తు ప్రతిగ్రామాన హెచ్చింది.

ఒక భూమి రెండు పంటలు పండించని 1½ రేటు శిస్తుకట్టుకొన్నారు మరొక రైతు ప్రథమకారు ముంచిగిపోయి దాని అరుగు పైరు పెరిగితే పుత్తర్వులేకుండా రెండోపంట పెట్టితనే నేరంక్రింద మూడు మూడున్నర రేట్లు చార్జీలేశారు. రెండుపంటలు పండించుకొన్నవారు 1½ రేటు శిస్తు ఒకకారు పండించుకున్నవారు రెండు మూడు రేట్లు శిస్తు. ఈలా వుంది ప్రభుత్వపు న్యాయపాలన. ... శిస్తు ... రైతు దుస్థితి ... కలుస్తోంది ... మాత్రం పడ్డదా ...

50 ఏళ్ల క్రితం ఈవారం

సెకండు ప్రిన్సుతో చెప్పి ఇది నతిచేయగలరా? కల్ల! కల్ల!!

నెల్లూరు ముచ్చట్లు

నెల్లూరు డిస్ట్రిక్టుబోర్డు వైస్ ప్రెసిడెంటు గిరి ఎన్నికల ముహూర్తం ఏ వరిత్తుంవారు పెడుతున్నారోగాని ప్రతిరపా విఘ్నాలేనా? మొన్నటి 31వ తేదీకి మూడుమార్లు తిరుగా 20 తేదికి వాయిదా వేసుకున్నారట. ప్రెసిడెంటుగారూ వివరానికి ... గ్రామాలుంటే?

* * *

గూడూరు-వెన్నూరు ... విషయంలో ... ఎలక్షనులో ... వర్తించి ... మగ్గిరా? ... వీధుల్లో ... రోజు ... సాహెబ్‌గారు ... ప్రాసారట! ప్రెసిడెంట్ గారూ! ఏది ... ఒకమాటు ... దండి!

* * *

ప్రెసిడెంటు ... గారు! ... లోకల్‌ఫండు ... విమిత్తమా? ... యాత్రికుల విమిత్తమా? కొంచెం ఇండియా ... చెప్పండి.

* * *

సర్కిలు ఇన్స్పెక్టరు మునిలాల గారు నెల్లూరునుండి ట్రాన్స్ఫర్ అయిపోయినాక నెల్లూరులో గాంబ్లింగ్ కేసులు పట్టుబడకుండా కారణ మెవరైనా చెప్పగలరా?

ఎన్నికలు న్యాయంగా జరుగుతాయా?

జనవాణి

సహకార సంఘాలా సమరాంగణాలా అని (మే 29 తేది) మీరు వ్రాసిన సంపాదకీయం సహకార ఎన్నికలను కళ్ళకు కట్టింది. కొత్తగా సభ్యులను చేర్పించే మిషతో ఎంత గందరగోళం సృష్టిస్తున్నారు? ఈ తని చేతన కార్యకర్తలకు అప్పచెప్పారు. వారు పాత ప్రెసిడెంట్ల ఇతర పెద్దల ఆదేశానుసారమే నడిచారు. వాటితో విభేదించినవారికి స్థానం లేకుండాపోయింది. మన బోటి సామాన్యులు ఏదిన్న సమాచారం కావాలని అధికారులవద్దకు పోయినా వారు చేతులెత్తి దండంపెట్టి తప్పించుకున్నారు. ఈ పరిస్థితులలో ఎన్నికలు న్యాయంగా జరుగుతాయని ఎవరైనా ఆశించగలరా?

కొత్త మెంబర్ల లిస్టు రికార్డులు వేతన కార్యదర్శులకు అప్పచెప్పడం పెద్ద తప్పు. ... రికార్డు ఇప్పటికి కొన్ని చోట్ల పాత ప్రెసిడెంట్ల వద్దనే వుంది. చేర్పులు, మార్పులు, స్వాహా సంఘటనలు కప్పిపుచ్చుకోవడం వంటివన్నీ అక్కడే జరుగుతున్నాయి. వాటి

—కొరవ 7 వ పేజీలో

చర్చిల్, హిట్లర్‌లకు మన దేశమంటే ఎంత ఏవగింపో!

ఈ నెల సందర్భంగా కొన్ని మహాత్మాగాంధీ దక్షిణ ఆఫ్రికాలో ట్రాన్స్‌వాల్ ... పోరాటం, ... గాంధీమహాత్ముని గురించి ... పూనుకుంటే అది

పాడారు. (హింసాతత్వం ... అన్నీ)

రష్యా విప్లవం ... క్రింద కలిసింది. నవంబర్ 7 వన 1917 సంవత్సరం, ... విప్లవాన్ని గూర్చి రాయడం ... ఎందరో గొప్పగొప్ప రచయితలు వ్రాశారు "ప్రపంచాన్ని ఊపివేసిన పది రోజులు" అని ... విలేకరి

జాన్ రీడ్ వ్రాశారు. ప్రజాశక్తి ప్రశక్తిగా పూర్వమెంది ... చేసింది అని మహాకవి సుబ్రహ్మణ్యభారతి తమిళంలో వ్రాశారు. తిలక్ మొట్టమొదట మనదేశంలో రష్యా విప్లవం యొక్క ప్రాముఖ్యతను గుర్తించినవారు.

కాని విప్లవం అంత సులభంగా వస్తుందా? దానికి విప్లవకారులుండాలి. పరిస్థితులు పరిపక్వదశకు రావాలి. ప్రజ

—కొరకు 11 వ పేజీలో

ప్రొఫెసర్ శేషాద్రి
ఆలోచనలు
అభిప్రాయాలు
ఆవేదనలు

అనంతరం. "దక్షిణాఫ్రికా నుండి మను ప్రాణ దాటుగాని ఒక మంత్ర వాది వచ్చాడు దేశానికి" అని వర్ణించింది ... హాస్యంగా "మిక్కీ మౌస్" (Micky Mouse) అనింది "మా గాంధీని ... దేశం ... వ్యయం చేస్తూంది" అన్నది; "కొల్లాయి కట్టితేనేమి మా గాంధీ మాలదై తిరిగితేనేమి" అని ఆంధ్రులు ఇంటింట పాడారు. ప్రథమ ప్రపంచ సంగ్రామం 1914 లో మొదలైంది. ... బ్రిటిష్ ప్రభుత్వాన్ని ... న్యాయంకాదని గాంధీమహాత్ముడు బ్రిటిష్ వారికి సహాయం చేశాడు. కైసరిహింద్ మెడల్ కూడ

గోపాలరెడ్డి హృదయం కవితా కుసుమ సౌరభ సంవాసితం!

తన కావ్యాన్ని ఒక కళాఖండంగా, రసవన్మయంగా తీర్చి దిద్ది సహృదయాహ్లాదాన్ని ఘటింపచేయడానికి కవికి, ప్రతిభ వ్యుత్పత్తి రెండూ ఆవశ్యకాలు. ప్రతిభ ... వాసనా వాసితం; వ్యుత్పత్తి విశేష ప్రయత్నైక లబ్ధం.

"జనహిత కమలామోదభానుడు," "ఉజ్జ్వలభాస్కరుడు", నవ్యాంధ్ర కవితా వియత్తలంలో ప్రతిభాప్రాభవదీపులు వెదజల్లుతున్న "శశిరవి" డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి రచనలను పరిశీలించి చూస్తే- ఈ రెండూ వారిలో ... ములై ప్రస్ఫుటంగా ప్రకాశిస్తున్నాయి.

డాక్టర్ గోపాలరెడ్డిగారి కవిత్వం వారి ఆకృతి- వ్యక్తిత్వాలవలెనే సమున్నతం, సమునాత్తం, సముజ్జ్వలితం, సౌందర్య సాహిత్య సమున్మీలితం. సమున్నతమైన వ్యక్తిత్వంనుండి ఉదాత్తము, ఉదారము, మధురము, మంజులము అయిన కవిత్వం ఆవిర్భవిస్తుంది. అందులోను

> ‹సౌందర్య
> నీరాజనా'లకు
> అగస్త్యరెడ్డివెంకురెడ్డి
> అభినందన
> నీరాజనం

అన్నిటా-అన్ని రంగాలలోను అనమానమైన ప్రజ్ఞాపాటవాలతో ఎన్నెన్నో అనుభూతులను, అనుభవాలను, అభిరుచులను, ఆదర్శాలను తంతించుకొన్న "తల నెరసిన" సరససారస్వతేయులైన గోపాలరెడ్డిగారి కవిత్వం పాఠకుల డెంద ములనమందానందతుందిలములు కావించి ... అతిశయోక్తిలేదు.

వైవిధ్యంతో కూడిన అనుభవాలను, అనుభూతులను తన హృదయంలో ఆవిష్కరించుకోవడంచేతనే తన హృదయం కవితా సౌందర్య సౌరభ సంవాసితమైంది. వారి కవితా ఖండికలలో ఆ ప్రతిచ్ఛాయలు ప్రతిఫలిస్తుంటాయి. పైగా గురుదేవులు 'విశ్వకవి' రవీంద్రుని శిష్యత్వంతో ప్రభావితులైన వారు కావడం చేత వినూతన భావాలతో వచనపోయెమ్సుగా రచించడానికి వీలుకలిగిందేమో అనిపిస్తుంది.

రాజకీయాది రంగాలనుండి విశ్రాంతి తీసుకున్నతర్వాతనే స్వేచ్ఛమైన సొంత జీవితంను ఒక వినూతనదీక్షలో, తనకు ప్రత్యేకమైన విశిష్టశైలిలో, కాంగ్రెస్ ... అలపించడానికి వారికి అవకాశం చిక్కింది. స్వీయకవితలు 1977 మే 24 నుండి ప్రారంభించింది. ఈ పదేండ్లలో అపూర్వములు, కమనీయములు అయిన ... ఎన్నింటినో మన కందించారు.

ఈనాడు ఆంధ్ర పాఠకులకు "సౌరభనీరాజనాలు" అనే మరొక కమ్మని కవితాకళాఖండాన్ని అందించారు.

ఈ కావ్యంలో 23 కవితాఖండికలు

న్నాయి. కొన్ని వ్యక్తులకు సంబంధించినవి, కొన్ని వాస్తవ జీవితచిత్రణలు, కొన్ని ప్రకృతి సంబంధమైనవి. మరి కొన్ని సంఘటనలకు సంబంధించినవి. అన్ని సరళసుందరమైన శైలిలో, లలితమనోజ్ఞమైన భాషలో అందరికీ సుబోధంగా, తలుకు పలుకున ఒక వినూతనమైన నుడికారపు సొంపుతో, నవనవోన్మేషభావవిన్యాసహేలతో రచింపబడినాయి.

మొదటి ఖండిక సి.పి. బ్రౌన్; ఇంకా కీర్ కాటన్‌ను కూడా చేర్చారు. తెలుగు వాఙ్మయానికి అనుపమానమైన సేవ కావించి మన భాషావికాసానికి ఎంతగానో తోడ్పడిన ప్రాతఃస్మరణీయుడు బ్రౌన్. కాటన్ మహాశయుడు మన నదులకు ఆనకట్టలు కట్టి తెలుగు మాగాణులను సస్యశ్యామలం చేసిన మహనీయుడు

"కాటన్ పాతాళగంగను పైకిపిలిచాడు
బ్రౌన్ తాళపత్రశయనమైన
సాహిత్యాన్ని

—కొరకు 8వ పేజీలో

గ్రంథ సమీక్ష

సాహితీ పరిమళాలు వెదజల్లే 'వ్యాసవల్లరి'

సంక్షిప్తత, సామ్యత, భావగాంభీరత, విశ్వజనీనత, జాతీయత, సరళత- రమణారెడ్డిగారి వ్యాస రచనలోని ప్రత్యేక గుణాలు. వారు అప్పుడప్పుడు వ్రాసిన వ్యాసాలను ఒక పుస్తకంగా ముద్రించడం ముదావహం. పాఠకులచే చదివింపజేసే శక్తి రమణారెడ్డిగారి రచనాశిల్పంలో ఉంది. ఇందులో గ్రహించదగిన అంశాలు అన్ని రచయితను గల బహుగ్రంథ పఠన శీలాన్ని, పరిశీలనాన్ని, ఉదాత్త భావ వికాసాన్ని తెలుపుతున్నవి.

వృత్తిచే న్యాయవాదులైన రమణారెడ్డిగారు ప్రవృత్తిచే సాహిత్యాభిమానులై, కవితారాధకులై, జాతీయ మహావ్యక్తుల

> రచయిత
> శ్రీ పి. వి. రమణారెడ్డి
> సమీక్షకులు
> శ్రీ సురభి నరసింహం
> పేజీలు107 వెల రు. 15
> ప్రతులకు పి. వి. రమణారెడ్డి
> అడ్వొకేట్, కస్తూరిదేవినగర్,
> నెల్లూరు-524 001

జీవిత విశేషాలను, వారి మానవతా దృక్పథాలను, పరిశీలించి, పరిశోధించి, సంగ్రహంగా, సత్యసమ్మతంగా, భావభరితంగా, వ్యాసకల్పవృక్షాల్లో, పరిమళాలు ప్రసరింపజేశారు. వీనిలో సర్వజ్ఞుడు, తిరువళ్ళువార్, నారాయణగురు, మదర్ థెరిసా- అనువారిని గూర్చిన వ్యాసాలు, సామాన్యులకు తెలియని క్రొత్త విషయాలు, వరకట్న రాకాసిని చిత్రించిన తీరు, ఐశ్వర్యముననూ రక్తయిత ఇచ్చిన కట్టుబద్ధమైన తీర్పు- వారి లోకజ్ఞతను తెలుపుచున్నది ప్రజాసేవిగా, విశ్వమానవుడుగా, సంఘ సంస్కర్తగా పేరొందిన వేమనను గూర్చి వ్రాసిన అంశాలు, వేమన కవి, కవితకు గల సామ్యాలు, మీ సాహితీ కృషిలోని

—కొరకు 11వ పేజీలో

నోటిఫికేషన్

నెం. 279/బి/81 27-5-87

ఎ. పి. డి. డి. సి. యఫ్. నెల్లూరు డైరీ వారిచే సరఫరాచేయబడు క్రీమ్‌మిల్క్, టోన్డ్‌మిల్క్ మొదలగు పదార్థములు ఈ క్రింద తెలుపబడిన ప్రదేశములలో మా తరఫున కమీషను పద్ధతిపై అమ్ముటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఆర్. టి. సి., బస్ డిపో, నెల్లూరు
2. " గూడూరు

వ్యాపారానుభవము కలిగియుండి దరఖాస్తులు చేయగోరువారు రు. 10,000/- లు (అక్షరములా పదివేలు) ధరావత్తు క్రింద మేనేజింగ్ డైరెక్టర్, ఎ. పి. డి. డి. సి. యఫ్ లిమిటెడ్ నెల్లూరువారి పేర క్రాస్డ్/పే ఆర్డరు గాని లిఖితపూర్వక దరఖాస్తుతో జతపరచి జాయింట్ డైరెక్టరు, నెల్లూరు మిల్క్ షెడ్, ... నెల్లూరువారి కార్యాలయమునకు 9-6-87 తేది 3 గంటల లోగా పంపవలెను. దరఖాస్తులు అదేరోజు సా. 4 గం లకు దరఖాస్తు దారుల సమక్షమున పరిశీలించబడును. ధరావతు జతపరచని దరఖాస్తులు అంగీకరించబడవు. ఇతర వివరములు ఆఫీసు పనివేళలందు ఆఫీసువారిని సంప్రదించవచ్చును.

యం. ప్రభాకరరావు
జాయింట్ డైరెక్టర్ (డి.డి.)

వేళపాళలేని ఆర్టీసి బస్సులు- గ్రామగ్రామాన ప్రజల గగ్గోలు!

దూరప్రాంతాలకు మనుషులు అని- ప్రయి వేటు బస్సులకంటే ఆర్. టి. సి. బస్సులు మేలు అనుకున్నారు. కరణాలు మన నెత్తిన పోరామ కన్నట్టు! ఇలా ఆర్. టి. సి. బస్సులు వచ్చి వాటి సుఖం అనుభవించిన తర్వాత వాటికంటే ప్రయి వేటు బస్సులే మేలు అని గగ్గోలు పెడు తున్నారు. పాతకంటే కొత్తది మేలుగా వున్నప్పుడు, సహజంగా సౌకర్యంగా వున్న పుడు ప్రజలు సంతోషిస్తారుగాని. కొత్త కంటే పాత మెరుగైతే మార్పు ఎందుకు? జరిగేదేనా? ప్రయివేట్ బస్సులను రద్దు చేసి ఆర్. టి. సి. బస్సులను ప్రవేశ పెట్టడం ఈవిధంగా చేస్తుంది. ఈ మార్పును ప్రజలు తమ పాలిటి వరప్రసాదంగా భావించడంలేదు. శాపగ్రస్త మనుకొం టున్నారు.

ఆర్. టి. సి. బస్సులను గూర్చి ప్రతి పూరినుండి గోల; గగ్గోలు. ప్రయి వేటు బస్ ఓనరయితే సరైన వేళకు పోతుంటేనో, త్రిప్పు తప్పిస్తేనో, నిలప వలసినచోట నిలపకుంటేనో, ఓవర్ లోడ్ చేస్తేనో రవాణాశాఖ పోలీసులతో చర్య తీసుకుంటారని భయం; లేదా ప్రజలు నిలదీసి అడుగుతారని జంకు. ఆర్. టి. సి. బస్సులకు అటువంటి భయాలేమీ లేవు. బస్ లో వుండే సిబ్బంది ఈ జిల్లాకు సంబంధించినవారుగా వుండరు: బస్సు నిలిపినా నిలపకపోయినా, ప్రయాణీకు లను ఎక్కించుకున్నా ఎక్కించుకోకపో యినా, కలెక్షన్ వచ్చినా రాకపోయినా; నిర్ణీత వేళలకు బస్సు తిరిగినా తిరక్క పోయినా అడిగేవారుండరు. ప్రజలూ అడిగినా ఆర్. టి. సి. వున్నతాధికార్ల దగ్గరకుగాని, కలెక్టరు ఆర్. టి. ఓ. వంటి అధికార్లదగ్గరకు గాని పోయి తమ ఇబ్బం దులు చెప్పుకోలేరు. గొణుక్కుంటూ సణు క్కుంటూ మనగాలి ఇంతేనని ఆ సౌకర్యా లను సహిస్తూ కాలం గడుపుతారు. మొత్తా నికి ఆర్. టి. సి. బస్సులమీద ప్రజకు ఏహ్యంగా వుంది; డిపో మేనేజరుగాని, ప్రాంతీయ మేనేజరుగాని ప్రయాణీకుల ఇబ్బందులు గమనించి బస్సుల రాకపోక లను క్రమబద్ధం చేయకుంటే ప్రత్యక్ష చర్యకు ప్రజలకు విధిలేని పరిస్థితి కల్పించినవారవుతారు!

* జిల్లావార్తలు *

24 కిలోమీటర్లకు రూ 3-25 లు! 30 కిలోమీటర్లకు రూ 3-00 లు!

ఆర్. టి. సి. బస్సుల చార్జీల నిర్ణయం ఎంత న్యాయంగా వున్నాయో చూడకుంటారు కలిచేడు పాఠకులు మహబూబ్ బాషా-

కలిచేడు-గూడూరు మధ్య దూరం 24 కిలోమీటర్లు; బస్సు చార్జి రూ 3.25 లు.

గూడూరు-కోట మధ్యదూరం 30 కిలో మీటర్లు; బస్ చార్జి రూ 3.00లు.

తక్కువదూరానికి ఎక్కువ చార్జి; ఎక్కువదూరానికి తక్కువ చార్జి. కోట మంత్రిగారి వూరనే ఆర్. టి. సి. వారి ఈ మొగమాటాలకు కారణం అంటారేమో. రీజనల్ మేనేజరుగారూ, చిత్తగించండి!

ప్రయివేటు బస్సులుండగా కలిచేడు వేళప్రకారం బస్సుల రాకపోకలు జరి గేవి, ఇప్పుడు ఆర్. టి. సి. వచ్చి తర్వాత అటు గూడూరునుండిగాని, అటు ... నుండిగాని మూడు నిమిషాల ఒకదానితో ఒకటి పట్టుకొని పరుగ...

—కొరకు 10 వ పేజీలో

కావలిపౌరులకు కంటినిండానిద్ర!

29 తేది- శుక్రవారం- రాత్రి కావలి పౌరులు కంటినిండా నిద్రపోయారు! దాదాపు పదిహేనేళ్ళుగా కావలి పౌరు లను హడలెత్తిస్తూ, 1985 ఎన్నికల సమయంలో పాలకిర్తి కోటయ్య దారుణహత్య సమయంనుంచి రాజకీయవాదులకు సైతం సింహస్వప్నంగా వుంటివ కత్రె ద్దుల జయపాల్ ఆరోజు పట్టపగలు నట్టనడి వీధిలో పదిహేను కత్తిపోట్లతో నిహతు డయ్యాడు. దాదాపు యాభైవేల జనాభా గల కావలిపట్టణం హాయిగా ఒకనిట్టూర్పు విడిచింది!

పదిహేను కత్తిపోట్లతో హతుడైన జయపాల్

జయపాల్ హత్యోదంతం ఇది-

29 తేది ఉదయం జయపాల్ స్కూటరుమీద ఉదయగిరి బ్రిడ్జి గేటు దాటివస్తుండగా పిట్ల సుధాకర్ (32) అనే వ్యక్తి అతనిని కత్తితో డొక్కలో పొడిచా డు. జయపాల్ స్కూటరు వదలిపెట్టి రక్తసిక్తమైన గుడ్డలతోనే అక్కరకుదాకై పాతికగజాలు పరుగెత్తగా సుధాకర్ అత నిని వెంబడించి భాగమీద, డొక్కలో, కంటిమీద, వీపుమీద కత్తితో మొత్తం 15 పోట్లుపొడిచి కట్టుజయపాల్ ఆస్పత్రికిచేర్చ బడేటప్పటికే మరణించినట్లు తెలిసింది.

—కొరకు 12 వ పేజీలో

నెల్లూరు నలుదిక్కుల్లో
విశ్వకర్మ

చక్కెర ఫ్యాక్టరీ ఎన్నిక వెనక్కుపోయింది!

చక్కెర ఫ్యాక్టరీ ఎన్నిక వెనక్కుపోయింది. 8 తేది నామినేషన్లు 22 తేది ఎన్నిక జరగవలసింది. కాని సభ్యత్వానికి సంబంధించి రాజకీయ వత్తిడుల పిటీషన్లతో హైకోర్టు స్టే యిచ్చింది. ఈ కేసు వెంటనే విచారించి తీర్పు చెప్తుంది. అంటే ప్రస్తుతానికి మన చక్కెర ఫ్యాక్టరీ ఎన్నికలకూడా వెళ్ళిపోయినట్లేనన్నమాట.

మూడేళ్ళలో రెండేళ్ళు చెరకు పాగు చేసినవారే సభ్యులనే ప్రభుత్వ నిర్ణయం అన్యాయమని, షేర్‌హోల్డర్లు, ఉత్పత్తిదార్లు అందరూ సభ్యులు కావాలనేది రిట్ దాఖలుచేసినవారి వాదం.

ఇంటర్ ఫలితాలు

ఇంటర్ సీనియర్ ఫలితాలు ఇంది వంకవరకు దిగువనిస్తున్నాము. బ్రాకెట్లో ఒంటి సబ్జెక్టులో గట్టెక్కినవారి సంఖ్య.

కాలేజి	హాజరైన వారు	ఉత్తీర్ణులు	శాతం
నెల్లూరు టవున్ :			
వి. ఆర్. సి.	985	428 (122)	45
కె. ఎ. సి.	343	152 (40)	43
డి. కె. మహిళ	361	122 (25)	34
జి ఐ ఆర్ ఆర్	79	23 (1)	29
ఇతరచోట్ల :			
నాయుడుపేట	147	73 (9)	50
గూడూరు			
గరల్స్	106	58 (20)	49
విద్యానగర్	200	78 (26)	39
కావలి			
జవహర్	627	243 (78)	39
వెంకటగిరి	182	51 (10)	28

బెదరింపుగా వుంటుంది!

జిల్లా రాజకీయాలలో అనాదిగా ఆధిపత్యం అనే కిరీటధారణకు సంబంధించిన కలతలు విరిసిపోతూనే ఉన్నాయి. ఎవరికి వారే తమ ఆధిపత్యం పెట్టుకోవాలని పోటీ పడుతుంటారు. ... వరదావిడావిడికాని సీరియస్‌గా తీసుకోదగినవి కావు!

గురువారంనాడు ... ఒక సభలో మాట్లాడుతూ మంత్రి శ్రీనివాసులురెడ్డి ఆనం సంజీవరెడ్డి తమ కుటుంబంలో చిచ్చుపెడుతున్నారని, తనకు మధ్య- తన సహోదరుడు చంద్రశేఖరరెడ్డి మధ్య విభేదాలు కల్పిస్తున్నారని వాపోయారట. మంత్రిగారు అన్నారు, సభకుపదిన్నవకారు విన్నారు గాని, మన బంగారం మంచిదైతే సంజీవరెడ్డి ఏం చేయగలడు?

శ్రీనివాసులురెడ్డిగారికి ఏకచ్ఛత్రాధిపత్యం తగ్గరాదు. చంద్రశేఖరరెడ్డిలో కొత్త అసంతృప్తి, అసూయను కల్గిస్తే, కల్పించివుండవచ్చు. వర్మవసాపంగా తన స్థానాన్ని మంత్రిగారికి గుర్తుచేయడానికి బెదరింపుగా సంజీవరెడ్డితో సర్దుబాటనే ప్రహసనాన్ని నటించి వుండవచ్చుగాని, చంద్రశేఖరరెడ్డి ఈపరిస్థితుల్లో "అన్న"ను గాని, తమ్ముడ్ని గాని దూరం చేసుకుంటాడని మేమనుకోము. అట్లా అనుకోవడం అవివేకమే అవుతుంది.

సొసైటీ ఎన్నికలకు సంబంధించి శ్రీ సంజీవరెడ్డి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. ఆ కృషిలో భాగంగా చంద్రశేఖరరెడ్డితోకూడా సంబంధం పెట్టుకొని వుండవచ్చు. కాని ఆర్థికంలో ఎవరూ ఎక్కువతక్కువ లేరు; ప్రాసలో పెదికె సమానంగా వుంటారు. ఇందువల్ల ఈయనవల్ల ఆయన పొరపాటు జరదు; ఆయనవల్ల ఈయన పొరపాటు జరదు; శ్రీనివాసులురెడ్డి ఒటువంటి చింతకేమీ అవసరంలేదు.

ఇంటిపన్నులు పెంచేశారు!

విదర్భాలి తెల్పుతగిన విధంగా ముఖ్యమంత్రిని మించిన ఘనుడు మరెవరు లేరు. మునిసిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత, ఇదివరకు నిలిపివేసివుంచిన ఇంటిపన్నుల పెంపకాన్ని పునరుద్ధరిస్తూ ఉత్తర్వు జారీచేశారు. గత సంవత్సరం సెప్టెంబరులో నెల్లూరుటౌను ఇళ్ళపన్ను లను పెంచివేశారు. అయితే ఎన్నికలు ముందుపెట్టుకుని ఈ పనిచేస్తే ఓటర్లు పులిమీదకు దెబ్బతీస్తారని తెలుగుదేశం ... గగ్గోలుపెట్టడంతో అక్టోబరు 24 తేది నాటికి నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఇది నిజమే కాలో ఆనాడే ఇంతకాలం నమ్మాను.

అయితే హఠాత్తుగా మొన్న 5 తేది ప్రభుత్వం మళ్ళీ పన్నులను, పాతతేదీ నుంచే పెంచుతున్నట్లు జి. ఓ. విడుదల చేసింది. ఎన్నికలు అయిపోయాయి కాబట్టి ఇప్పట్లో పాలకుల తమకు చేయగలిగిందేమీలేదన్న ధీమా ముఖ్యమంత్రి కల్గినదే ఇందుకు కారణమేమో! ఈ దుర్మార్గాన్ని ప్రతిఘటించడానికి, శ్రీ గండవరపు సీతారామరెడ్డి నాయకత్వంలో ఒక సంఘం ఏర్పడింది. సింహపురి పౌరులందరూ ఈ సంఘానికి సహకరించి, అన్యాయపు పన్నులపై పౌరులు ఉక్కుదళంగా యుద్ధం ప్రారంభించడం అవసరం.

17 పిల్లల యువతిని చెరిచి, చంపేశారు!

వినడానికే ఒళ్ళు జలదరించే దార్ణం; బుచ్చిరెడ్డిపాళెం సమీపంలోని అన్నారెడ్డిపాళెంలో మాదిళ్ళ కృష్ణమ్మ అనే పదిహేనేళ్ళ యువతిని ఒక నర కపు దుర్మార్గులు చెరిచి గొంతునులిమి చంపి, దూలానికి ప్రాలుతో వ్రేలాడగట్టి

వెళ్ళారట. 4 తేది సాయంత్రం జరిగింది ఘోరం. దాసపుంగలో సామూహిక బలాత్కారం ప్రకటించిన ఈ దుర్మార్గమై సుమారు పదిమంది సంబంధమున్నట్లు ... 18 సంవత్సరాలలోపు ... దీనిపై సత్వర చర్యతీసుకోవాలని ... విచారణ జరగాలని ప్రజలు కోరుతున్నారు.

అమరుడైన రాజమోహన సాయిరెడ్డిని నిందిస్తే ఒరిగేదేమిటి!

గ్రామోద్యోగ సభ

58 సంవత్సరాలుగా పని చేయనున్నట్టి గిన ఆర్డరు జారీచేసిన మాజీ గ్రామోద్యోగులందరికీ పునరుద్యోగాలివ్వవలసిందిగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్నిగూర్చి; గ్రామోద్యోగులకు సంబంధించి హైకోర్టులో పెండింగులో వున్న కేసు లనుగూర్చి చర్చించుటకు జిల్లా గ్రామోద్యోగుల సమావేశం 9-6-87 తేది ఉ. 2 గంటలకు ఫంక్షన్‌హాలులో జరుగుతుందని, యావన్మంది గ్రామాధికార్లు హాజరుకావాలని కార్యదర్శి శ్రీ జి. వి. రమణయ్య కోరుతున్నారు. రాష్ట్రస్థాయిలోను, మాజీ గ్రామాధికార్లకోసం నిరంతరం పోరాటం జరుపుతున్న శ్రీ దేవళ్ళ దశరథరామయ్య ప్రసంగిస్తారు.

మరణాలు

ప్రఖ్యాతసినిదర్శకుడు శ్రీ పి. పుల్లయ్య (77) మే 28 తేదీ మద్రాసులో కాలధర్మం చెందారు. ఆయన భార్య కాంతకుమారి ప్రఖ్యాత సినీ నటి.

పుల్లయ్య నెల్లూరు నవాబుపేట వాస్తవ్యులు. 1935 లో ప్రొడక్షన్స్ ... స్థాపించి ... అనేక చిత్రాలు నిర్మించారు; అనేక విశిష్ట చిత్రాలకు దర్శకత్వం వహించారు. ప్రాంతంవారికలో నవ నరు ... సంబంధం వుండేదట.

* * *

కాంగ్రెస్ అభిమాని మాజీ మునిసిపల్ కౌన్సిలరు, ఏ సి కూరగాయల మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు, సామ్యుడు శ్రీ ఎస్. ఎ కె ఎస్. ఖద్దూస్ (58) 31 తేది గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. ఆయన కు భార్య, ఆరుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

ఖద్దూస్ మరణానికి సంతాపసూచకంగా ఏ సి మార్కెట్ 1 తేది మూతబడింది.

నెల్లూరు బజారు

మొలగొలుకు (పాతవి)	2100-00
,, (కొత్తవి)	1850-00
ఐ ఆర్. 20	1450-00
సన్నాలు	1400-00

ప్రపంచ దృక్పథం కలిగిన ప్రాంతీయ పత్రిక 'జమీన్ రైతు'

జమీన్‌రైతు రామానాయుడు జయంతి సభ 3 తేది సాయంత్రం టౌన్ హాల్‌లో ముక్తసరిగా జరిగింది. ఇప్పటివరకు జరిగిన 13 జయంతులకంటే, దీనికి ఒక ప్రత్యేకత వుంది. జమీన్‌రైతు అభిప్రాయాలు, ఆదర్శాలు, పోకడతో ఏమాత్రం ఏకీభవించని 'విశాలాంధ్ర' సంపాదకుడు శ్రీ సి. రాఘవాచారి ఈసారి రామానాయుడు అవార్డు స్వీకరించారు.

అవార్డు స్వీకర్తల ఎంపికలో 'జమీన్ రైతు' అనుసరిస్తున్న విశాల దృక్పథానికి; ప్రతిభ తప్ప- వ్యక్తిగత, సిద్ధాంతపరమైన అంశాలేవీ అర్హతానర్హతల నిర్ణయంలో పరిగణనకు తీసుకోని తత్వానికి మరొక ఉదాహరణ ఇది. జమీన్‌రైతు కమ్యూనిస్టు వ్యతిరేకి; పత్రికల సంకే మానిక చిత్తశుద్ధితో అభిమానించే కాంగ్రెస్ విధానాలు తప్ప. హింసాత్మక తత్వంతో కూడిన కమ్యూనిజంవల్ల ప్రయోజనం లేదని మా దృఢవిశ్వాసం; కాని రాఘవాచారిగారు ఒక కమ్యూనిస్టు పత్రికకు సంపాదకుడే కాదు నామమాత్ర సిద్ధాంతాలకు అతీతంగా విశాలమైన విజ్ఞానం కల్గిన వ్యక్తికూడా!

మరొక రకంగాకూడా ఈ ఏడాది జయంతిసభకు విశిష్టత వుంది. సమకాలీన పాత్రికేయరంగం గురించి, పత్రికలకున్న సామాజికపరమైన బాధ్యత గురించి, నేటి పోకడల గురించి సమగ్రమైన, సాధికారమైన, విషయపూర్ణమైన చర్చ ఈసారి జయంతి సభ జరిగింది. వక్తల ప్రసంగాలలో జర్నలిజం తప్ప మరో అంశం ప్రస్తావనకు రాలేదు.

సభకు అడ్వొకేట్ శ్రీ వి. అనంతరామయ్య అధ్యక్షత వహించారు. తన మానసిక వికాసానికి రాజకీయ పరిజ్ఞానానికి తొలి దినాలలోనే జమీన్ రైతు పత్రిక ఎంతో దోహదం చేసిందన్నారు. జమీందారీ ఉద్యమంలో ఎంతటి నిర్భీతిని ప్రదర్శించిందో, ఈనాటికీ జమీన్ రైతు అంతే ధైర్యసాహసాలు వ్యక్తం చేస్తున్నదని ఆంధ్ర ఉద్యమంలో అగ్నిశిఖలెగసింది, దాదులమహారావహించి రాష్ట్రసమైక్యతకోసం నిలబడి నిలువ మానవమైనదని ప్రశంసించారు. ఎమర్జెన్సీ కాలంలోకూడా తనదైన ప్రత్యేకబాణీలో, ధాటితో అధికారంలో వున్నవారిని విమర్శించడం, నిర్భయమైన పోలీసు యంత్రాంగానికి చురకలు తగిలించడం అపూర్వమైన విషయమన్నారు శ్రీ అనంతరామయ్య.

తర్వాత జమీన్‌రైతు మేనేజింగ్ ఎడిటర్ శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తి వెయ్యి రూపాయల నగదు, సన్మానపత్రంతో రాఘవాచారిగారిని సత్కరించారు. రామానాయుడు అవార్డుకోసం ఏటా 500 రూపాయలు వడ్డీ వచ్చేరీతిలో శ్రీ ఎం. ఎస్. రెడ్డి ఒకనిధిని ఏర్పాటు చేసివుంచినారు. ఈ సారి జమీన్‌రైతు యాజమాన్యం దానిని వెయ్యిరూపాయలకు పెంచింది.

రాఘవాచారిగారు ఒక పత్రికా సంపాదకుడుగా కాక, సమకాలీన పత్రికారంగాన్ని నిశితంగా, సూక్ష్మంగా పరిశీలించి, అధ్యయనంచేసిన ఒక మేధావి వలె, అత్యంత ఆవేదన వ్యక్తంచేస్తూ ప్రసంగించారు.

జమీన్‌రైతు ఉద్యమాల బిడ్డగా పుట్టి, పెరిగిన పత్రిక; పెద్దపెద్ద దినపత్రికలు సంకుచిత దృష్టితో ఏ జిల్లాకాజిల్లా, ఏ మండలానికామండలం ఎడిషన్లు ప్రచురిస్తూ, ప్రాంతీయ దురభిమానాలు రెచ్చగొడుతుంటే, ప్రపంచ దృక్పథం కల్గిన ప్రాంతీయ పత్రికగా 58 ఏళ్ళు మనగలగడం అపూర్వం; ఏ జాతికైనా జమీన్ రైతువంటి పత్రికలు గర్వకారణం అన్నారాయన.

రామానాయుడు జయంతి సభలో రాఘవాచారి ప్రశంసలు

పత్రికారంగం పరిశ్రమగా మార్పు చెందేకొద్దీ సామాజిక బాధ్యతలనుంచి దూరమైపోతూంది. బ్రిటిష్ మాంచెస్టర్ పత్రికా సంపాదకుడు 1930 దశకంలో అన్నారు- పత్రికాపరిశ్రమ సాంకేతికంగా పెరిగిపోయేకొద్దీ చెప్పడానికి ఏ అభిప్రాయమూ లేనివారిచేతిలో సాధనంగా మారిపోతుందని! ఆమాట ఇప్పుడు నిజమైంది. గుత్తపెట్టుబడిదారీ సంస్థలు ఆధిపత్యం సంపాదించి, ప్రజలకు పత్రికలకు మధ్య అగాధం సృష్టిస్తున్నాయి. పాత్రికేయ ప్రమాణాలు, జర్నలిజం నీతులు, సాంప్రదాయాలు తదితరాలను గాలికివదలిపెట్టి, ఏది ఏరకంగా రాస్తే పత్రిక అమ్ముడుపోతూంది అన్న సూత్రమొక్కటే ఆధారంగా వ్యాపారం చేస్తున్నారు.

దీని ఫలితమే-పాఠకులు సంపాదకీయాలు చదవడంమాని, సీరియల్స్ చదివే అలవాటుచేసుకోవడం. ఈ వ్యాపారం ఎంత వికృతరూపం ధరిస్తున్నదంటే-పత్రికలో సంపాదకుడి మాటకు విలువ పడిపోయి, పబ్లిషర్ మాటే నెగ్గుతున్నది, అన్నారు శ్రీ రాఘవాచారి.

పత్రికలు ప్రజాభిప్రాయం సృష్టించడానికి ప్రయత్నించవలసింది పోయి ప్రజలేది అడిగితే అదే ఇస్తూనా మనే వాదంతో ప్రజల మానసిక బలహీనతలను సొమ్ముచేసుకుంటున్నాయని, విలువలను దిగజారుస్తున్నాయని విమర్శించారాయన. కోటీశ్వరులు తప్ప పత్రిక పెట్టడానికి మరెవ్వరికీ వీలుగాకపోవడం శోచనీయమైన విషయమని, ధాటితో, అభిప్రాయాలతోకూడిన పత్రికారంగంలో వ్యాపారాత్మక ధోరణులు సృష్టిస్తున్న తెగులునుంచి ప్రజలను రక్షించడానికి, ప్రతి పాత్రికేయుడు ఆత్మపరిశీలన చేసుకోవలసి వుందని అన్నారాయన.

దినపత్రికలు మరీ సంచలనాత్మక వార్తలతో సర్క్యులేషన్ పెంచుకోవడం ఒక్కటే ధ్యేయంగా పెట్టుకోవడం శోచనీయమన్నారు శ్రీ రాఘవాచారి. వాషింగ్టన్ పోస్ట్ ఎడిటర్ [illegible] చెప్పినట్లు, పూర్వీకులు తమకుతోచింది చెప్పడానికి పత్రికలుపెడితే ఇప్పటివారు తమకు కన్పించింది ప్రతిదీ అమ్మడానికి ప్రచురిస్తున్నారు. ఈ ధోరణులు మారాలి అని విజ్ఞప్తి చేశారాయన.

రాఘవాచారిగారు దాదాపు గంటసేపు అనర్గళంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడినంతసేపూ సభలో చీమచిటుక్కుమన్న శబ్దం సైతం వినరాలేదు.

తొలుత సభకు మేనేజింగ్ ఎడిటర్ శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తి స్వాగతించారు. రామానాయుడు అవార్డుకు అర్హులైనవారి ఎంపికలో జమీన్‌రైతు అనుసరిస్తున్న విశాల దృక్పథాన్ని, స్వేచ్ఛా ప్రవృత్తిని వివరించి చెప్పారు. పెద్ద పత్రికల వ్యాపారాత్మక ప్రభంజనంలో చిన్న పత్రికల మనుగడ అసాధ్యంగా పరిణమిస్తూందని అన్నారు.

ఈసారి కూడా ఆనవాయితీ తప్పకుండా ఎలక్ట్రిక్ రామయ్య రామానాయుడుగారి పటాన్ని ఘుమఘుమలాడే మల్లెపూలతో అలంకరించారు. నాయుడుగారిపట్ల ఆయన భక్తిశ్రద్ధలు ప్రశంసనీయమైనవి. స్టేట్‌బ్యాంక్ ఉద్యోగి శ్రీ శేషగిరిశం ప్రార్థనగా రాయప్రోలు గేయాన్ని కమ్మగా పాడారు.

అరాచకం

(మొదటిపేజి కొరవ)

1 తేది తర్వాత మంత్రిగారు మండలంలోని ఐదు సొసైటీల ఎన్నికలను నిలిపివేస్తున్నట్లు సహకార మంత్రినుంచి టెలిఫోన్ ఆర్డర్ వచ్చిందట; నోటిఫికేషన్ విడుదలైన తర్వాత వాటిని ఆపడం మాతరం కాదంటే, నోర్మూసుకొని చెప్పింది చేయండని గద్దించారట. ఆ దబాయింపుతో ఇది అన్యాయం అక్రమమని కాంగ్రెస్‌వారు చేసినగోల అరణ్యరోదనే అయిపోయింది చివరికి. నిర్భీతికి మారుపేరుగా ప్రసిద్ధిచెందిన కలెక్టర్ శ్రీ జన్నత్‌హుస్సేన్‌గారు కూడా ఈ విషయంలో నిస్సహాయులైపోయినట్లుంది.

ఇది చాలదన్నట్లు, సొసైటీలలో గెలుపు అనుమానంగా తోచిన గ్రామాలను తారుమారుచేసే కార్యక్రమం జోరుగా జరుగుతూంది.

అనంతసాగరం సొసైటీనుంచి పలు గ్రామాలను 2 తేది సాయంత్రం చిట్టిగొట్టాలు: ఆత్మకూరు సిండికేట్ రైతుల సహకార సంఘానికి మంత్రిపాడునుంచి [illegible] గ్రామాలనుతెచ్చి కలిపారు. జన్నపాళెం, ఈదగాలి సొసైటీలనుంచి కంటేపల్లి ఇంద్రగిర అనే గ్రామాలను తీసివేసి కాదు. కొండాపురంనుంచి కాకుటూరు గ్రామాన్ని కలిగిరికి తరలించారు. తెర్లపూడి దుగరాజపట్నం తదితర సొసైటీలలో కూడా మార్పులు చేశారు. చిలకలమర్రి సొసైటీలో 300 మంది సభ్యులను చేర్చుకొంటున్నట్లు, 3 తేది సాయంత్రం తంతి వచ్చిందట. వీటన్నింటికీ మంత్రినుంచి టెలిగ్రాఫిక్ ఉత్తర్వులు వచ్చాయట. అసలు ఎన్నికలకు సంబంధించి మంత్రులు స్టేలు మంజూరుచేయడమంటే ప్రజాస్వామ్యాన్ని మంటగలపడమే: అదికూడా నోటిఫికేషన్ విడుదలై, నామినేషన్లు వేసినతర్వాతకూడా చేయడమంటే నిరంకుశత్వాన్ని నెత్తిన రుద్దడమే. ప్రభుత్వంలో ఇంతకంటే ఎన్నోరెట్లు అధికారం చెలాయించిన కాంగ్రెసు మంత్రులెవరూ ఇటువంటి దుస్సాహసాలకు పాల్పడి ఎరుగరు.

మొత్తంమీద రెవెన్యూమంత్రి ఇష్టారాజ్యంగా పరిస్థితులు మారిపోవడంతో, సహకార ఎన్నికలు పెద్ద ప్రహసనంగా తయారౌతున్నాయి. ఇంత అరాచకంలో ఎన్నికలు జరపడమెందుకు? ప్రజలను మభ్యపెట్టడానికి కాకుంటే ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు నిరసనగా గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించడం మేలు కాదా?

బ్యాంకు అధ్యక్షతకు అధికార్ల సూచన?

జిల్లా పోలీసు పెద్ద రెవెన్యూ అధికారి ఒకరు కలిసి సహకార సంఘం ఎన్నికల పరిస్థితిపై చంద్రబాబునాయుడుకు ఒక నివేదిక సమర్పించినట్లు తెలుస్తోంది. పోలీసు సీఐడీ వర్గాలనుంచి సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి, సమీక్షించి వీరు నివేదిక రూపొందించారట. మంత్రి, జిల్లా చేర్మన్ ఇద్దరూ రెడ్లు కాబట్టి, కావలి డివిజనుకు చెందిన కమ్మవారి నెవరినైనా నిలబెట్టడం బాగుంటుందనికూడా వీరు సూచించారట.

అధికారులెందుకు చెప్పింది, తమకుమాలిన ధర్మాలు?

జలగంపై అసంతృప్తి

(మొదటి పేజీ కొరవ)

ముద్రపడిన వ్యక్తులచేత పార్టీ పరిస్థితులపై అధ్యయనం చేయించడం ఏమిటన్నది అందరి ప్రశ్న.

ఇదిట్లావుంటే, ఫెయిర్ ఫాక్స్ తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు వివరించడానికి సభలు పెట్టడంలో కూడా వెంగళరావు సక్రమంగా వ్యవహరించలేదని ఆరోపణ. ఆయన హైదరాబాదులో ఒకసభ పెట్టి తన బాధ్యత తీరిందని వెళ్ళిపోయారు.

ఒకవంక ఎన్టీరామారావు అత్యంత పకడ్బందీగా తమపార్టీని పటిష్టపరచుకొంటుంటే కాంగ్రెసు మాత్రం దినదినానికి నిర్వీర్యం కావడం పలువురిలో అసంతృప్తి రగులుస్తూంది.

జనవాణి

(3 వ పేజీ కొరవ)

ఇబ్బంది ఎదురైతే కార్యకర్తలు సెలవు పెడుతున్నారు: లోగడ లావాదేవీలకు పాల్పడుతున్నారు

ఇంకొకప్రశ్న పేరు ఈ తేదీలోగా సభ్యులైపోయారు కొంతమందికి తాము సభ్యులైనట్లు కూడా తెలియదు. వీరందరికీ రేపు సొసైటీలలో అప్పులిట్లా ఇస్తారు? ఎక్కడినుంచి తెచ్చి ఇస్తారు? ఒకవేళ ప్రతి పేదవాడూ రేపు అప్పుకోసం వెళ్ళితే ఎట్లా సమాధానం చెప్తారు? ఎందుకీ ప్రహసనాలు?

జన్నపాళెం -దేవళ రాధాకృష్ణారెడ్డి

శివారెడ్డి పద్యాలు

కి. శే. రామనారాయుడు

[illegible]

శాంతాకుమారి

[illegible]

చరణసింగు

[illegible]

నీరాజనం

(4 వ పేజీ తరువాయి)

సాహిత్యాన్ని వెలుగులోకి తెల్చారు" — ఈ రెండు వాక్యాలలోనే ఆ మహా కవుల మహోన్నత వ్యక్తిత్వాన్ని మన ముందు నిలిపి మనలో వారి పట్ల భక్తి ప్రపత్తులను రేకెత్తిస్తారు.

"షైదీ పాజహాన్" ఖండికలో వారి ...

[illegible]

"నిండు బ్రతుకు బ్రతికేవాడు
మరిమి దర్యాజాగుండా రాటపల
సిందే" ...

[illegible]

"గిరిగింతలు పెట్టాద్దు
విసిగింతరాదు
..."

[illegible]

...

"పల్లెనుండి పల్లెకు ... ఓగ" ...

[illegible]

"కాంగ్రెసు తల్లి ఒడిలోనే పెరిగాను
అపోరకిపికలే త్రోవను చూపాయి
...
సాగించాను
......తరపుల కావు కాంగ్రెసును
పెంచింది
అహింసాయుత ఐనోద్యమాలే" అంటూ

[illegible]

కవిత్వం అందరం చెప్తాము. కాని ఆ చెప్పేతీరులో ఒక సొయగం, ఒక హొయలు, ఒక సౌకుమార్యం, ఒక సౌందర్యం గోచరించాలి. ...

[illegible]

...అనుపమ ప్రత్యేకత. అదుగ హృదయం ...

గోపాలరెడ్డిగారు మహాకవి. ... కాంగ్రెస్ వెలుగులతో మోహనత్వాన్ని వెదజల్లిన కవిగారు. ★

పంచాంగం

మృగశిర కార్తె

8-6-87 తేది సోమవారం ఉ గం 1-05 గంటలకు మృగశిరకార్తె ప్రవేశం

వారాతి తిథులు

6	శని	నవమి	ఉ 8-48 గం. ప.
7	ఆది	దశమి	ఉ 8-41 గం. ప.
8	సోమ	ఏకాదశి	ఉ 8-32 గం. ప.
9	మంగళ	ద్వాదశి	ఉ 7-21 గం.ప.
10	బుధ	త్రయోదశి	ఉ 6-07 గం.ప.
		చతుర్దశి	తె 4-33 గం. ప.
11	గురు	పూర్ణిమ	రా 2-34 గం. ప.
12	శుక్ర	బహుళ పాడ్యమి	రా 12-06 గం. ప.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

శ్రీదేవి రాజకీయ రంగ ప్రవేశానికి ప్రేరణెవరు?

అన్నట్టుండి శ్రీదేవి రాజకీయ రంగంలో ప్రవేశించనున్నట్లు చేసిన ప్రకటన చాలామందిని దిగ్భ్రాంతుల్ని చేసింది. సినిమా రంగంలోని వారికి రాజకీయరంగ ప్రవేశం కష్టమేమీ కాదు. విశేషంగా ప్రజాదరణ పొందుతుంటే, ఆరాధ్య దైవాలుగా కొలిచే ప్రజలు తమ తలపై పెట్టుకుంటారు. సినిమా తారలు ఇలా ఒక్కొక్కరుగా రాజకీయరంగ ప్రవేశం చేస్తున్నారని కొందరి నమ్మకం. కాని, అఖిల భారత తారగా ఖ్యాతి సాధించినా, ప్రస్తుత దేశ విదేశ పరిస్థితులు సరైనా ప్రవర్తన జ్ఞానం ఏమీలేని శ్రీదేవికి ఈ బుద్ధి స్వయంగా పుట్టినట్టు లేదు. ఎవరి ప్రోత్సాహంతోనో ఈ నిర్ణయానికి వచ్చి ఉండాలి. తాను రాజకీయరంగంలో కూడా రాణించి నాయకురాలవగలనని తన తల్లిదండ్రులు ఆశిస్తున్నారని. వాళ్ళు ఏ నిర్ణయం తీసుకున్నా సముచితంగానే ఉంటుందని ఆమె పాత్రికేయులతో చెప్పింది. "మా బాబాయి బోరస్వామి శివకాశి ఎం. ఎల్. ఎ.; నా అసంఖ్యాక అభిమానులు కూడా నా రాజకీయరంగ ప్రవేశం పట్ల హర్షిస్తారు. అంతే కాదు; నాకు ప్రజాదరణం వస్తుంది కూడా." అని తన నమ్మకాన్ని తెలియజేసింది.

శ్రీదేవి ఎక్కువగా అభిమానించే జయలలిత ఉన్నట్టుండి రాజకీయరంగంలో ప్రవేశించలేదు. పొలిటికల్ సైన్స్‌లో ఎం. ఎ. పట్టా పుచ్చుకుంది. రాజకీయ పరిజ్ఞానం అపారంగా ఆర్జించింది. ఏ విషయం గురించైనా అనర్గళంగా మాట్లాడగలదు. ఇప్పటికీ ఆమెకు ఎంతో గ్లామర్ ఉందని ఆమె సభలకు హాజరయ్యే వారి సంఖ్య నిరూపిస్తోంది. రాజకీయరంగంలోకి ప్రవేశించే వారికి కొంత అర్హత ఉండి తీరాలని రుజువు చేసింది. కాని, శ్రీదేవి ఏ ప్రేరణతో, ఎవరి ప్రోత్సాహంతో రాజకీయ రంగంలో ప్రవేశిస్తుందో దురూహ్యంగా ఉంది.

రాజకీయ చిత్రాలపై నిషేధం

ఇటీవల విడుదలైన చిత్రాలలో ఎక్కువగా అధికార పార్టీ ఎం. ఎల్. ఏ.లు, అసెంబ్లీ వాతావరణాన్ని హ్యాస్యకరించే విధంగా ఉన్నాయి గనుక అలాంటి చిత్రాలను నిషేధించగోరే ఒక బిల్లు తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబడింది. వ్యక్తిగత విలువలను దెబ్బతీసే చిత్రాలను నిర్మించితే వాటిని వెంటనే రెండేళ్ళ నుంచి ఐదేళ్ళ వరకు నిషేధించవచ్చు. అలా నిషేధించబడిన చిత్రాలను ఏ థియేటర్‌లో నైనా అతిక్రమించి ప్రదర్శిస్తే మూడేళ్ళ జైలుశిక్షను, ఐదువేల రూపాయల జుల్మానా విధించబడతాయని నిర్ణయించబడింది.

ఇటువంటి బిల్లు తమిళనాడులో ప్రవేశపెట్టబడ్డాక మన రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టినా మనం ఆశ్చర్యపోనక్కర్లేదు. ★



'మువ్వగోపాలుడు'లో విజయశాంతి, గొల్లపూడి మారుతీరావు

హీరో బర్త్‌డేలు నీరసంగా జరుగుతున్నాయి

ఇదివరకు హీరోల పుట్టిన రోజున కొన్ని దినపత్రికలలో నిండుపేజీ ప్రకటనల సప్లిమెంట్లు వుండేవి. ఏదో ఒక చిత్రం తప్పనిసరిగా విడుదల అయ్యేది. మే 31న హీరో కృష్ణ జన్మదినోత్సవం నాడు ఈ ఏడు అలాంటి హడావిడి ఏమీ లేదు. "ముద్దాయి" వగైరా కృష్ణ నటించిన చిత్రాలు సిద్ధంగావున్నా, కొనుగోలుదారులు ఉత్సాహం చూపకపోవడంతో విడుదలకాని పరిస్థితి ఏర్పడింది.

కొంతమంది నిర్మాతలు చిత్రనిర్మాణానికి తిలోదకాలిచ్చేసి, తమ స్వస్థలాలకు తిరిగివెళ్ళిపోవాలనే తలంపులో వున్నారు. మరికొందరు మరే ఇతర వ్యాపారాలైనా చేసుకోవాలనే సన్నాహాలలో వున్నారు. సినిమా మోజుతో మద్రాసుకు వచ్చి ఇళ్ళ అద్దెలు విపరీతంగా పెరిగిపోవడానికి కారకులైన నిర్మాతలు మద్రాసు వదలి వెళ్ళిపోతే, ఇళ్ళ అద్దెలు తగ్గిపోతాయనే ఆశతో వున్నారు తమిళ సోదరులు.

చిత్రాలధాని తగ్గితే నాణ్యత తప్పకుండా పెరుగుతుందనే ఆశతో వున్నారు చాలామంది. కొందరు నటీనటులు తమ రేట్లు తగ్గించాదామని బయట చెప్పుకున్నా, నమ్మలేకపోతున్నారు కొందరు. మే నెలలో అక్కడక్కడ రెండుమూడు చిత్రాల షూటింగ్‌లు తప్ప ఏవిధమైన హడావిడి కనిపించడంలేదు. మొత్తంమీద ఈ పరిస్థితులవల్ల నిర్మాతలు కాస్త ఆగి, ఆలోచించడానికి తీరిక ఏర్పడింది. చేసిన తప్పులు మళ్ళీ చేయకుండావుంటే, క్రమక్రమంగా తెలుగు చిత్రపరిశ్రమ పరిస్థితి మెరుగవచ్చు. కొంతకాలమయ్యాక పరిస్థితులు కుదుటపడి, యథాప్రకారం తయారైతే, మళ్ళీ కోలుకోవడం కష్టం. ఈ విషయాన్ని కూడా కొందరు ఈపాటికే గుర్తించివుంటారు. ఇకనైనా ఆడంబరాలకు పోక అత్యుత్తమమైన కథా చిత్రాలను ఎన్నుకుని రూపొందిస్తేనే ప్రజలకు కూడా తెలుగుచిత్రాలపట్ల ఆసక్తి పెరుగుతుంది లేకపోతే ఇక అంతేసంగతులు, ఏదిఏలావున్నా చిత్రపరిశ్రమలోనివారు కళ్ళుతెరిచారు!

మా మద్రాసు సినిమా ప్రతినిధి

పోస్టర్లకు కూడా సెన్సార్!

సినిమాలను ఆకర్షించడానికి ఆయా సినిమాలకన్నా వాటి పోస్టర్లు ఎంతో సెక్సీగా, అసభ్యంగా, అశ్లీలంగా ఉంటూ రోడ్డు మీద వెళ్ళేవారి మతులు చెడగొడుతున్నాయి గనుక పోస్టర్లను అదుపులో ఉంచేందుకు తమిళనాడు ప్రభుత్వం ఒక సెన్సార్ బోర్డును ఏర్పాటు చేయడానికి నిశ్చయించింది. ఇకనుంచి వాల్ పోస్టర్, కటౌట్ వగైరాలు ముందుగా ఈ సెన్సార్ బోర్డు వారి పరిశీలనకు పంపి, అనుమతి పొందాల్సి ఉంటుంది. అట్లా అనుమతి లేకుండా వాటిని ప్రదర్శిస్తే చట్టరీత్యా చర్య తీసుకోబడుతుంది.

అంతే కాదు; పాఠశాలలు లేక కళాశాలల వార్షికోత్సవాలలో శాస్త్రీయ నృత్యాలు తప్ప డిస్కోడాన్సులాంటివి ప్రదర్శించకూడదని కూడా తమిళనాడు ప్రభుత్వం ఆంక్ష విధించింది.

నెల్లూరీయుల చిత్రం "విజేత విక్రం"

డాక్టర్ ఎం. తిరుపతిరెడ్డి సమర్పించే సంయుక్తా మూవీస్‌చిత్రం "విజేత విక్రం" ఏర్కాడులో 15 రోజులపాటు జరిగిన షూటింగ్‌లో రెండుపాటలను క్లయిమాక్స్ సన్నివేశాలను భారీఎత్తున చిత్రీకరించారు. ఈ చిత్రంలో యాక్షన్‌తోపాటు సెంటిమెంట్, హాస్యంకూడా సమపాళ్లలో ఉన్నాయి. వెంకటేష్ హీరో. ఉత్తరాది నుంచి దిగుమతి చేసుకోబడిన ఫరా హీరోయిన్. అంకా రావు గోపాలరావు, నూతన్ ప్రసాద్, సుధాకర్, రంగనాథ్, వీరభద్రరావు, రాళ్ళపల్లి, పూర్ణిమ, వై. విజయ, సుమిత్రకూడా నటించారు. నిర్మాత: కె. వరప్రసాదరెడ్డి, డైరెక్టర్: ఎస్. ఎస్. రవిచంద్ర,

నెల్లూరీయుడు డైరెక్ట్‌చేసే 'రౌడీబాబాయ్' త్వరలో రిలీజ్

నెల్లూరీయుడు సత్యారెడ్డి డైరెక్షన్‌లో వంకమూరి త్రివిక్రమరావు సమర్పించే "రౌడీ బాబాయ్" చిత్రంలో కళ్యాణ చక్రవర్తి హీరో. నెల్లూరు వ్యక్తులమైన అశ్విని హీరోయిన్. సత్యనారాయణ, చెరీ గాలిని, అల్లు రామలింగయ్య, నాగేష్ మాడా, వై విజయ, శ్రీలక్ష్మి, మమత, కల్పనారాయ్, బెనర్జీ, అశోక్‌కుమార్‌లు కూడా నటించారు. ఈచిత్రంలో ఆత్రేయ చాలా చక్కని పాటలు వ్రాశారు. ★



వడుగుపాడు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

[illegible] నం. 86/87 తేది 3-6-87

నెల్లూరు జిల్లా కోవూరు మండలం వడుగుపాడు గ్రామపంచాయితీలో [illegible] చేయుటకు [illegible] పనులు [illegible] తేది 16-6-87 గురువారం మధ్యాహ్నం 3 గం [illegible] టెండరు [illegible] తేది 15-6-87 సాయంత్రం 5 గం. [illegible] కార్యనిర్వహణాధికారి [illegible]

వ. నం.	పని వివరం	ఎస్టిమేటు విలువ	డిపాజిట్
1)	బైపాసు రోడ్డులో [illegible] రోడ్డు [illegible] 4" పైపుతో కేసింగు గొట్టపుబావి నిర్మించుట	10000/-	500/-
2)	పెద్దవడుగుపాడు బైపాసు రోడ్డు సెంటర్‌లో 4" పైపుతో కేసింగు గొట్టపు బావి నిర్మించుట	10000/-	500/-
3)	పాత హరిజనవాడలో దేవాలయం దగ్గర 4" పైపుతో కేసింగు గొట్టపు బావి నిర్మించుట	10000/-	500/-
4)	[illegible] సెంటర్‌లో 4" పైపుతో కేసింగు గొట్టపు బావి నిర్మించుట	10000/-	500/-
5)	[illegible] రోడ్డులో [illegible] సెంటర్లో 4" పైపుతో కేసింగు గొట్టపుబావి నిర్మించుట	10000/-	500/-
6)	[illegible] 4" పైపుతో కేసింగు గొట్టపు బావి నిర్మించుట	10000/-	500/-
7)	పెద్దవడుగుపాడులో [illegible] నుండి [illegible] సైడు కాలువ వరకు సైడుకాలువ నిర్మించుట	4500/-	225/-
8)	పెద్దవడుగుపాడు షేక్ [illegible] ఇంటి నుండి షేక్ [illegible] ఇంటివరకు [illegible] సైడుకాలువను రిపేరు చేయుట	5300/-	265/-
9)	చిన వడుగుపాడులో గోపిరెడ్డి [illegible] ఇంటినుండి [illegible] కాలువవరకు సైడుకాల్వ నిర్మించుట	8500/-	425/-
10)	చిన్నవడుగుపాడులో [illegible] రాఘవరెడ్డి ఇంటినుండి షేక్ [illegible] ఇంటివరకు వున్న సైడుకాలువ రిపేరు చేయుట	1600/-	80/-
11)	చిన వడుగుపాడులో శ్రీనగర్ రోడ్డులో [illegible] రామిరెడ్డి ఇంటిదగ్గర సైడుకాల్వ రిపేరుచేయుట	1800/-	90/-
12)	కొత్త హరిజనవాడలో వున్న సైడు కాల్వను రిపేరు చేయుట	5500/-	275/-
13)	చిన్నవడుగుపాడులో శ్రీనగర్ రోడ్డులో షేక్ [illegible] ఇంటినుండి [illegible] వరకు మట్టి మరియు గ్రావెలు రోడ్డు వేయుట	1900/-	95/-
14)	సరస్వతినగర్‌లో [illegible] నుండి [illegible] నగర్ వరకు గ్రావెలు రోడ్డు వేయుట	4800/-	240/-
15)	పాత హరిజనవాడలో [illegible] ఇంటినుండి [illegible] ఇంటి వరకు గ్రావెలు రోడ్డు వేయుట	1800/-	90/-
16)	చిన్నవడుగుపాడులో [illegible] సుబ్రహ్మణ్యం ఇంటినుండి [illegible] వెంకటసుబ్బయ్య ఇంటి వరకు గ్రావెలు రోడ్డు వేయుట	1900/-	95/-
17)	[illegible] సుబ్రహ్మణ్యం ఇంటినుండి ఎం. వి. [illegible] ఇంటివరకు మట్టి మరియు గ్రావెలు రోడ్డు వేయుట	2000/-	100/-
18)	చిన వడుగుపాడులో [illegible] పెంచలయ్య ఇంటి నుండి [illegible] ఇంటివరకు గ్రావెలు రోడ్డు వేయుట	2100/-	105/-
19)	చిన వడుగుపాడులో [illegible] పెంచలయ్య ఇంటి నుండి షేక్ [illegible] ఇంటివరకు గ్రావెలు రోడ్డు వేయుట	2500/-	125/-
20)	పాతహరిజనవాడలో [illegible] ఇంటినుండి [illegible] ఇంటివరకు మట్టి మరియు గ్రావెలు రోడ్డు వేయుట	2500/-	125/-
II	[illegible] సరఫరాచేయుట :		
1)	[illegible] 25 [illegible] చేయుట		200/-

కె. వి. కృష్ణయ్య, కార్యనిర్వహణాధికారి



[illegible] వడుగుపాడు [illegible] రెవిన్యూ మంత్రి [illegible] ప్రసంగిస్తున్నారు. చిత్రంలో [illegible] రమణయ్య, [illegible] గంగాధరం [illegible]

7వ తరగతి పరీక్షా ఫలితాలు

7వ తరగతి పరీక్షలలో పూర్తి [illegible] అభ్యర్థుల జాబితా

జిల్లా ప్రజాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గూడూరు:

23710, 712, 714, to 718, 720 to 722, 724, 725, 786 to 788 790, 792, 795, 801, 809 to 824, 826, 827, 830 to 832, 838, to 847, 849, 853, 855

ఎ.బి.యం. జూ. కాలేజి కావలి:

23860 to 863, 865 to 872 874, 876 to 878, 881 to 908 910, 912 to 914, 916 to 925 930, 931.

సెయింట్ జోసెఫ్స్ తెలుగు మీడియం బాలికల ఉన్నత పాఠశాల, నెల్లూరు;

23932, 934, 936, 937, 940, 942 to 945, 947 to 949, 955 964 to 967, 969 to 972, 975 976, 978, 983 to 985, 988, 989, 994, 24011, 012, 015, 021, 022 024, 025, 031,033 to 036, 038, 040, 046, 048, 050 to 057, 1062, 063, 070, 072, 074, 076, 079, 081,082 084, 085, 087 to 092, 094 to 102, 106 to 110, 112 to 116 119 to 122, 128, 129, 131 to 145, 153, 159, 161 & 24430.

సెయింట్ జోసెఫ్స్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల, నెల్లూరు.

24018, 164, 166, 169 to 171 173 to 176, 178 to 184, 191 193, to 195, 205, 207, 209 211 to 221, 223, to 228, 233 to 236, 238, 239, 242, 245, 249 to 252, 254, to 262, 265 266, 268 to 271, 274 to 277 279 to 293, 295 to 304, 306 to 308, 311 312, 314, 316, 317, 318, 320 to 351, 353 to to 355, 358 to 361 363, 364 368, 370, 372, 374, 376 to 378, 380, 381, 383 to 397, 399, 400, 405 to 408 410, 412 to 415, 417, to 419, 424 to 426.

జిల్లా వార్తలు

(8 వ పేజి తరువాయి)

మూడు బస్సులొస్తాయట; మళ్ళీ ఐదు గంటలవరకు ఒక్కబస్సూ అంతు వుండదట. అదీగాక పూర్వం కలిదేహు నుండి నెల్లూరుకు ఐదు బస్సులుంటే ఆ ప్రైవేటు ఆర్. టి. సి. బస్సు ఒక్కటే ఒక్కటున్నదట. ప్రయాణీకులను ఎక్కడ దావమంటారు అంటారు గ్రామస్తులు.

[illegible] ఆర్. టి. సి. బస్సును గోగుల పల్లి వరకు పొడిగించమని [illegible] రోడ్డు రవాణా సంస్థవారికి ఆ గ్రామాలవారు అనేకసార్లు మనవిచేసు కున్నారట. కానీ [illegible] గోసులపల్లి చంద్రశేఖరపురం గోపాలపురం గ్రామస్తులు [illegible] మంటున్నారు.

[illegible] గ్రామస్తులకు అసలు కష్టాలు ఆర్. టి. సి. బస్ వేసినతర్వాత ప్రారంభమయ్యాయట. అంతకు ముందుండిన ప్రైవేటు బస్సు [illegible] రోజుకు 14 సింగిల్స్ తిరుగుతుంటే, ఆర్. టి. సి. బస్సు వేళపాళా లేకుండా పన్నెండు ట్రిప్పులే తిరుగుతున్నారట. అసలు గ్రామస్తులకు అత్యంత ఉపయోగకరమైన ఆఖరు ట్రిప్పు ముగించారట. చదవేస్తే వున్నమతి పోయినట్లుగా వుంది పరిస్థితి అంటారు వారు.

గూడూరుకు [illegible] వున్న [illegible] బస్సేలేదట. ఆర్. టి. సి. వారు ఒక రొమ్ముబస్సైనా వేయరా [illegible] అంటారు ఆ గ్రామస్థులందరు.

ఆత్మకూరు సొసైటీ సభ్యత్వం వేలకు పోయింది!

ఆత్మకూరు [illegible] సేవాసహకార సంఘం సభ్యత్వం వందలలో వుండినది వేలకు పెరిగిపోయింది. సభ్యత్వం చేర్పించడం, గుర్తింపు కార్డులు సంపాదించడం ఒక తిరునాళ్ళలా వుంది. తెలుగుదేశం, బి.జె.పి. బోగస్ కార్డులు సంపాదించడంలో పోటీపడుతున్నారు. కాంగ్రెస్‌వారి కదలికమాత్రం లేదు. సొసైటీల పునర్వ్యవస్థీకరణ పుణ్యమా అని కొందరు కాంగ్రెస్ నాయకులు సైతం తెలుగుదేశం అభిమానులు కావడం విశేషం.

వెంకటగిరి లాడ్జిలలో సహకార ఎన్నికలు

ఫోటోలతోటి గుర్తింపు కార్డులు మే 25 తేదిలోగా సొసైటీలకు అందవల్సి వుండగా 26 తేదిగూడా వెంకటగిరిలో కట్టలు కట్టలు ఖాళీ కార్డులు తీసుకపోవడం చూస్తే ఏదో పెద్ద గోల్మాలే జరుగుతున్నట్లు అనుమానం కలుగుతున్నది. సొసైటీల పెయిడ్ సెక్రటరీలు వెంకటగిరి లాడ్జిలలో మకాంవేసి అధికారపార్టీ నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ బోగస్ గుర్తింపు కార్డులను వందలు వేలు సృష్టిస్తున్నట్లు సభ్యుల్ని చూడకుండానే ఏదో ఒక గజిటెడ్ ఆఫీసర్‌చేత సంతకాలు పెట్టిస్తున్నట్లు పుకారుగా వుంది.

ఈ బోగస్ సభ్యులతో బోగస్‌గా ఏర్పడే సొసైటీలు ప్రజలకు చేసే సహకార సేవ ఎంత బోగస్‌గా వుండగలదో వూహించుకోవచ్చు.

పినాకినీతీరం

(2 వ పేజి తరువాయి)

ప్రభుత్వం నాలుగురోజులు సంతాపదినాలుగా ప్రకటించి గౌరవాన్నివ్వడం సముచిత [illegible] శక్తిగౌరవాలు మరీ ఎక్కువై ప్రజలకు [illegible] దాయా అనిపించింది. లోక్‌దళ్ అధినేతగా ఆయన జాతీయనాయకుడు కావచ్చు; కాని ప్రజానాయకుడు కాదు. ఆయన ఒక ప్రాంతానికి, ఆ ప్రాంత ప్రజల్లో ఒక వర్గానికిమాత్రం అభిమానపాత్రుడు. అరాధ్యుడు. దేశవ్యాప్తంగా ప్రజల గౌరవాన్ని చూరగొనడానికి [illegible] యాలలో మెరుగైన వున్నత ప్రమాణాలను పాటించినవాడుకాదు. [illegible] రాష్ట్రాలలో అంతగా తెలిసినవాడు కాదు, ప్రజలకు సన్నిహితుడైనవాడు కాదు.

అందువల్లనే చరణ్‌సింగ్ మరణాన్ని నెల్లూరీయులు కేవలం ఒక ప్రముఖుని అస్తమయ వార్తగా స్వీకరించారుగాని, [illegible] హర్యానా ఎన్నికల దృష్టితో ఏమో, ఆ నాలుగు రోజులు [illegible] చూరదప్పినులు [illegible] విధిస్తుంటే ఇదేమి [illegible] అనుకున్నారు ప్రజలు!

ఈ ప్రాంతానికి [illegible] 1967 నుండి ఆయన [illegible] చరణ్‌సింగ్ ఒక [illegible] రైతు [illegible] అంత [illegible] వరకు ఆయన [illegible] అందరం [illegible]

శేషాద్రి

(4 వ పేజి తరువాయి)

[illegible]

మొండివాదం; చాల అపాయకరం.

గాంధీమహాత్ముడు అహింసాత్మకంగా [illegible]

[illegible]

పోయింది. 1920 సత్యాగ్రహం దీని తోనే ప్రారంభం కదా! మొదటిసారిగా దేశమంతటా హిందూముస్లిం ఐక్యతా నినాదాలతో జరిగిన సత్యాగ్రహమది.

[illegible]

పిలిచేవారు.

మొదటి ప్రపంచ సంగ్రామం తర్వాత రెండవ సంగ్రామం వరకు తర్వాత మరి కొంతకాలం వరకు ప్రపంచంలో ఎటు

[illegible]

(సశేషం)

గ్రంథ సమీక్ష

(4 వ పేజి తరువాయి)

[illegible]

గోడౌను అద్దెకు ఇవ్వబడును

నెల్లూరు మద్రాసుబస్టాండు ఎదురుగా వహాబ్‌పేట కమర్షియల్ టాక్సు ఆఫీసు దగ్గరలో పెద్దహాలు గోడౌనుకు బాడుగకు ఇవ్వబడును. వివరములకు:

పి. చంద్రశేఖరరెడ్డి
23/1526, వహాబ్‌పేట, నెల్లూరు-3
ఫోన్ నెం: 8067

జట్లకొండూరు గ్రామ పంచాయతీ

టెండరు ప్రకటన

మనుబోలు మండలము ఏరియాలోని జట్లకొండూరు గ్రామ పంచాయతీ 1987-88 సం॥కు పిచ్చికమ్ములు బల్లాలు ఇతర విడి భాగములు, ట్యూబ్‌సెట్లు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు తే 12-6-87 ది ఉ 11 గం॥ల వరకు క్రింది సంతకముచేసినవారిచే స్వీకరించబడును. అదేరోజు ఉ 12 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును అని తెలుపడమైనది.

పల్లంరెడ్డి పట్టాభిరామిరెడ్డి
సర్పంచ్

ఈదూరు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

ఈదూరు గ్రామ పంచాయతీకి దిగువ చూపబడిన వస్తువుల సప్లయి చేయుటకు ధరావత్తు చెల్లించి టెండరుతోపాటు జత పరచవలెను. 16-6-87 మ. 3 గం ల వరకు సీల్డుటెండర్లు తీసుకొనబడును. అదే రోజు 3-30 గం కు టెండర్లు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పని పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1) 4' ట్యూబులైట్లు, స్కూబల్బులు మరియు చౌకలు, స్టార్టర్లు మొదలగునవి. ధరావత్తు రు. 50/ లు

2) 4' ట్యూబులైటు సెట్టు, కాంపులు, జి. ఐ. పైపులుతోకలిపి సెట్టు 1కి ధరావత్తు రు 50/ లు.

-ఆర్. చంద్రారెడ్డి
సర్పంచ్

భూమి అమ్మబడును

నెల్లూరునకు 7 కి. మీ దూరములో ముత్తుకూరు రోడ్డునందు 6 ఎకరములు భూమి కలదు; ఫిల్టరు పాయింట్లు కలవు. నీటివసతి కలదు. కావలసినవారు సంప్రదించండి

వి. ఆర్. ట్రేడ్‌లింక్స్
వి. రామారావు
ఫోన్: 6830

గూడూరు సబ్ కోర్టులో
I. A. No. 44 of 87
O. P. No. 42 of 87

1. శిరసనమేటి రాఘవరెడ్డి, 2 శిరసనమేటి బాలకృష్ణారెడ్డి Rep. Themselves and other pattadar's and Ryots of Gudur village West and East.

-పిటిషనర్లు

1. గూడూరు గ్రామ సముదాయ భూమి విచారణ సంస్థ Rep. by its President 1. పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి 2. వేమారెడ్డి రామరాఘవరెడ్డి, సెక్రటరీ అండ్ ట్రెజరర్. 3. దువ్వూరు శేషు& రామిరెడ్డి, మెం. 4 మాంగుంట రంగారెడ్డి, మెంబరు, 5. శిరసనమేటి మల్లు రామిరెడ్డి

-రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

ఈ నెంబరులోని వాదులు, ఇతర పట్టాదారుల తరపున గూడూరు గ్రామ రైతుల తరపున 1 to 4 ప్రతివాదులు పైన గూడూరు గ్రామ సముదాయ విచారణ సంస్థ మేనేజిమెంటులోవున్న గ్రామ సముదాయ భూములలోని ఆదాయములకు లెక్క చెప్పవలసినదిగాను వాటికి 5వ ప్రతివాదికి 2/9 భాగం వరుమానం చెల్లించవలసినదిగాను సదరు సంస్థ తరపున వారి ఆధీనములో వుండు భూములను ఎలాంటి పరాధీనము చేయకుండా పర్మినెంటు ఇంజక్షన్ పరిహారమును కోరుతూ Representative capacity లో దావా చేసియున్నందున ఎవరికైన అభ్యంతరమున్న యెడల 10-6-87 తేది కోర్టులో 10 గంటలకు హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

-యం. దశరధరాం
పిటిషనర్ల అడ్వొకేటు.



జన్నా శివనారాయణరెడ్డి, లక్ష్మీప్రసన్న, వీరి పరిణయం 21 తేది నెల్లూరులో జరిగింది.

జయపాల్

([illegible])

కావలి వెంగళరావునగర్‌లో ఇళ్ల స్థలాల విషయమై జయపాల్ సుధాకర్ తమ్ముడు అతని కుటుంబ సభ్యుల తీవ్రంగా ఘర్షణ పడుతుండినారట. దాని ఫలితమే ఈ హత్య అంటున్నారు. హత్యచేసిన సుధాకర్ జయపాల్ కుల స్తులే; వారి బంధుకోటిలో నివాసేకి; అతడు ప్రస్తుతం గన్నవరం రూరల్ పోలిస్‌స్టేషనులో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడట తన కుటుంబానికి జరిగిన అన్యాయంతెలిసి సుధాకర్ కావలికి వచ్చి ఉదయగిరి గేటువద్ద పొంచివుండి జయపాల్‌ను పొడిచి చంపాడట. తర్వాత సాయంత్రం 7 గంటల ప్రాంతంలో సుధాకర్ న్యాయంగా టౌన్ పోలిస్‌స్టేషనుకు వెళ్ళి లొంగిపోయాడట.

జయపాల్ వయస్సు 39 భార్య, పిల్లలు ఇద్దరు. ముగ్గురు అన్నదమ్ములు వున్నారు. ఇతని భార్య దుర్గమ్మ గతంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా వుండినది మొన్నటి ఎన్నికలలో జయపాల్ తమ్ముడు కౌన్సిలర్ అయ్యారు.

జయపాల్ పేరుమోసిన నేరస్తుడు. కావలి చుట్టుపక్కల ప్రాంతంలోనేగాక, అంతర్ రాష్ట్ర నేరస్తుడని పేరు. అతడు పోలీసుల నేరస్తుల జాబితాలో వుండినాడు. మాజీ కావలి ఎం ఎల్ ఏ [illegible] సంఘసేవకు దంపతులు ఒకరు అతని నేరస్తుల జాబితానుండి తొలగింప చేసారట, ఒకప్పుడు ఇతను కాంగ్రెస్ పెద్దలకు సన్నిహితంగా వుండేవాడు; తర్వాత వారికే సింహస్వప్నమైనాడు. ఇటీవలి కాలంలో తెలుగుదేశం ప్రముఖులు అతనికి ముఖ్యులు కావడంతో అతను విజృంభించిపోయాడు. జయపాల్ లోగడ ఎన్నోనేరాలు చేశాడు, కొన్నిట్లో తప్పించుకున్నాడు: తప్పించుకున్న వాటిల్లో [illegible] లో ఒక వ్యక్తి హత్యానేరం ఒకటి. అతని పేరువింటేనే ధనికవర్గం ముఖ్యంగా వ్యాపారస్తులు హడలిపోయేవారు. [illegible] ★

Edited, Printed & Published by N. Dojendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001